రాగం :

తాళం :

రచన : కందుకూరి రామభద్రరావు

సంగీతం :

గానం :

# 111. ఎంత చక్కనిదోయి యీ తెలుగు తోట

ప॥ ఎంత చక్కనిదోయి ఈ తెలుగు తోట

ఎంత పరిమళమోయి యీ తోటపూలు

ఏ నందనమునుండి యీ నారు తెచ్చిరో

ఏ స్వర్ణ జలము లీ మడుల కెత్తిరో

ఇంత వింతల జాతులీ తోటల పైరులో

ఈ తోట ఏపులో వింత నవకము విరియు ॥ఎంత చక్కని॥

చ॥1 ఏ అమృత హస్తాల ఏ సురలు సాకిరో

ఏ అచ్చరలవురువు లీ తీరు దిద్దెనో

ఈ పూల పాలలో యింత తియ్యందనము

ఈ లతల పోకిళ్ళ కింత వయ్యారములు ॥ఎంత చక్కని॥